
ఇబ్లీబన్ ప్రాంతంలోని శివాజీ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న మాజీమంత్రి కృష్ణాయాదవ్, బీజేపీ నాయకులు


అంబర్‌పేటలో శివాజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీజేపీ సీనియర్ నాయకుడు కృష్ణాయాదవ్, నేతలు యశ్వంత్, తదితరులు


అంబర్‌పేట పటేల్‌నగర్‌లో శివాజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్, మాజీ కార్పొరేటర్ పద్మావతి


బాగ్‌అంబర్‌పేట డివిజన్ బీజేవైఎం అధ్యక్షుడు ఏడెల్లి బాబు ఆధ్వర్యంలో శివాజీ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న బీజేపీ నేతలు డాక్టర్ గౌతమ్‌రావు, అజయ్‌కుమార్ తదితరులు

ఛత్రపతి శివాజీ మహారాజ్‌కు నివాళి


కాచిగూడ శివాజీనగర్‌లో ర్యాలీని ప్రారంభిస్తున్న కార్పొరేటర్ కన్నె ఉమాదేవి, బీజేపీ సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షుడు కన్నె రమేష్‌యాదవ్ తదితరులు

ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను బుధవారం అంబర్‌పేట, ముషీరాబాద్ నియోజకవర్గాల్లో ఘనంగా నిర్వహించారు. కవాడిగూడ, ముషీరాబాద్, రాంనగర్, గోల్నాక, అంబర్‌పేట, కాచిగూడ, నల్లకుంట తదితర ప్రాంతాల్లో శివాజీ చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఇబ్లీబన్ ప్రాంతంలోని శివాజీ విగ్రహానికి మాజీమంత్రి సి.కృష్ణాయాదవ్, గంగానగర్‌లో శివాజీ విగ్రహానికి అంబర్‌పేట ఎమ్మెల్యే వెంకటేష్, రాంనగర్ మీసేవ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి ముషీరాబాద్ ఎమ్మెల్యే గోపాల్ పూలమాలలేసి నివాళులు అర్పించారు. ఆయా ప్రాంతాల్లో కార్పొరేటర్లు విజయ్‌కుమార్ గౌడ్, ఉమాదేవి, రచనశ్రీ, మాజీ కార్పొరేటర్లు, బీజేపీ, బీఆర్‌ఎస్ నాయకులు శివాజీ చిత్రపటాలకు నివాళులు అర్పించారు.

- రాంగనర్/కవాడిగూడ/ముషీరాబాద్, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి)


గోల్నాక డివిజన్ గంగానగర్‌లో నివాళులు అర్పిస్తున్న అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ తదితరులు


రాంనగర్‌గుండు చౌరస్తాలో శివాజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు



కవాడిగూడ డివిజన్ దోమలగూడ బండానగర్‌లో ఛత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న కార్పొరేటర్ జి.రచనశ్రీ, మాజీ కార్పొరేటర్ రవీందర్ తదితరులు


ఎస్‌ఆర్‌టీ పోచమ్మ దేవాలయం సమీపంలో బీజేపీ నేత బండారు భారతి ఆధ్వర్యంలో శివాజీకి నివాళులర్పిస్తున్న పావనివినయ్‌కుమార్ తదితరులు


రాంనగర్ మీసేవ చౌరస్తాలో శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, బీఆర్‌ఎస్ యువజన నాయకుడు ముఠా జైసింహ, తదితరులు


ముషీరాబాద్‌లో శివాజీ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న బీఆర్‌ఎస్ నాయకుడు శ్రీధర్‌చారి తదితరులు


చలో ఢిల్లీ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీ ఆర్.కృష్ణయ్య, గుజ్జ కృష్ణ, మట్ట జయంతిగౌడ్ తదితరులు

మహిళా బిల్లులో బీసీలకు 50 శాతం సబ్ కోటా ఇవ్వాలి : ఆర్.కృష్ణయ్య

బర్కత్‌పుర, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి): మహిళా బిల్లులో బీసీ మహిళలకు 50 శాతం సబ్ కోటా విధించి, రాజ్యాంగ రక్షణ కల్పించాలని ఎంపీ ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. వచ్చే పార్లమెంట్ సమావేశాలలో బీసీ మహిళ సబ్ కోటా బిల్లు ప్రవేశపెట్టాలన్నారు. బుధవారం కాచిగూడ అభినందన్ గ్రాండ్ హోటల్‌లో బీసీ సంక్షేమ సంఘం మహిళా విభాగం జాతీయ ఉపాధ్యక్షురాలు మట్ట జయంతిగౌడ్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ సంయుక్త ఆధ్వర్యంలో బీసీ మహిళా సంఘాల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ మహిళా బిల్లును కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో పాస్ చేయించిందని, అయితే బీసీ మహిళలకు మాత్రం సబ్ కోటా ప్రకటించలేదన్నారు. సబ్ కోటా విధిస్తేనే మహిళా బిల్లుకు సార్థకత ఉంటుందన్నారు. మార్చి18, 19వ తేదీల్లో ఢిల్లీలో ఆలిండియా మహిళాసదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. ఈ సదస్సులలో కేంద్రమంత్రులు, మహిళా ఎంపీలు అన్ని పార్టీల నేతలు హాజరవుతారని తెలిపారు. కార్యక్రమంలో బీసీ సంఘాల నేతలు గుజ్జ సత్యం, నందగోపాల్, సుధాకర్ ముదిరాజ్, ఉదయ్ నేత, జక్కుల వంశీకృష్ణ, సునీత, ప్రణీత, స్వరూప, భాగ్యలక్ష్మి, జ్యోతి, ప్రమీద, అనురాధ తదితరులు పాల్గొన్నారు.


వీధిదీపాలకు మరమ్మతులు

కవాడిగూడ, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి): కవాడిగూడ డివిజన్‌లోని పలు వీధుల్లో వెలగని వీధిదీపాలకు అధికారులు మరమ్మతులు చేయించారు. ఈనెల 16న జోనల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేయడంతో స్పందించి, బుధవారం కవాడిగూడ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో వీధిదీపాలకు మరమ్మతులు చేసినందుకు కాంగ్రెస్ పార్టీ సీనియర్‌నాయకులు ఆకుల ప్రవీణ్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. మరమ్మతు పనులను కవాడిగూడ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆకుల ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ నేతలు శేఖర్, ధర్మేందర్, విజయ్‌కుమార్, కృష్ణ, సతీష్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ స్ట్రీట్ లైట్ ఏఈ సౌమ్య, సిబ్బంది బాలునాయక్ పాల్గొన్నారు.

ట్రస్మా మండలాధ్యక్షుడిగా సయ్యద్ అహ్మద్ భక్తియార్

ముషీరాబాద్, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రికగ్నైజ్‌డ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్(ట్రస్మా) ముషీరాబాద్ మండలం నూతన కమిటీని అసోసియేషన్ సీనియర్ గౌరవాధ్యక్షుడు వెంకటేష్ ప్రకటించారు. ముషీరాబాద్‌కు చెందిన రేడియెంట్ హైస్కూల్ కరస్పాండెంట్ సయ్యద్ అహ్మద్ భక్తియార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా నియమితులయ్యారు. బుధవారం ముషీరాబాద్‌లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...ట్రస్మా ప్రధానకార్యదర్శిగా అంకం శ్రీకాంత్, కోశాధికారిగా టి.మురళీధర్‌రావు, ఉపాధ్యక్షులుగా నీలం సంజీవ్ తోపాటు పూర్తి స్థాయి కమిటీని ప్రకటించారు.


మండలాధ్యక్ష, కార్యదర్శులు సయ్యద్ అహ్మద్ భక్తియార్, శ్రీకాంత్ తదితరులు


క్రాస్‌రోడ్‌లో నిరసన వ్యక్తం చేస్తున్న వామపక్షాల నేతలు

కార్పొరేట్ ప్రయోజనాలు కాపాడేందుకే కేంద్రబడ్జెట్

చిక్కడపల్లి, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ కార్పొరేట్ సంస్థల ప్రయోజనాలను కాపాడేందుకు ఉపయోగపడుతుందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ ఆరోపించారు. ఆర్టీసీక్రాస్‌రోడ్‌లో బుధవారం జరిగిన వామపక్షాల నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ బడా కార్పొరేట్ శక్తుల ప్రయోజనాలను కాపాడేవిధంగా ఈ బడ్జెట్ ఉందన్నారు. సామాన్యప్రజలకు నేరుగా లబ్ధి కల్పించేందుకు ఎలాంటి చర్యలూ లేవన్నారు. రాష్ట్రంలో బీజేపీ నుంచి ఇద్దరు కేంద్రమంత్రులు, 8 మంది ఎంపీలున్నా రాష్ట్రానికి రావాల్సిన నిధులు రాబట్టలేకపోయారని తెలిపారు. సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి ఎస్ వెంకటేశ్వరరావు, సీపీఎం నగర కార్యదర్శి ఎం.వెంకటేష్, సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు బండారి రవికుమార్, సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శివర్గసభ్యులు హన్మేశ్, ఎంసీపీఐయూ రాష్ట్ర నాయకులు అనిల్‌కుమార్, ఎస్‌యూసీఐ రాష్ట్ర కమిటీ సభ్యులు తేజ, ఎం.శ్రీనివాస్, ఎం.శ్రీనివాసరావు, ఎం.దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మకుంట పునరుద్ధరణను పూర్తిచేయాలి : వీహెచ్

రాంనగర్, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి): బతుకమ్మకుంట చెరువు పునరుద్ధరణ పనులు త్వరితగతిన పూర్తి చేసి, రాబోయే బతుకమ్మ పండగకు మహిళలు బతుకమ్మలను అక్కడ నిమజ్జనం చేసేలా చర్యలు తీసుకోవాలని హైడ్రాను మాజీ ఎంపీ వి.హనుమంతరావు కోరారు. బుధవారం హైడ్రా ఆధ్వర్యంలో బతుకమ్మకుంటలో చేపట్టిన పునరుద్ధరణ పనులను వీహెచ్ పరిశీలించారు. ఈ సందర్భంగా అందులో నీరు రావడంతో గంగ పూజ నిర్వహించారు. అనంతరం మహిళలతో బతుకమ్మ ఆటలు ఆడించి, సందడి చేశారు. అనంతరం వీహెచ్ మాట్లాడుతూ కబ్జాకు గురైన బతుకమ్మ కుంట చెరువు స్థలాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకుని, చెరువు పునరుద్ధరణ పనులు నిర్వహించేలా కృషి చేసిన హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు కృతజ్ఞతలు చేశారు. ఈ స్థలాన్ని కాపాడేందుకు తాను చేసిన పోరాటం ఫలించిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ సి.రోహిణ్ రెడ్డి, ప్రధానకార్యదర్శి తొలుపునూరి కృష్ణగౌడ్, ఖైరతాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శంభుల ఉషశ్రీ, టీపీసీసీ కార్యదర్శి శంభుల శ్రీకాంత్‌గౌడ్, నాయకులు ఆర్.లక్ష్మణ్‌యాదవ్; మోత రోహిత్, కోట అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


బతుకమ్మకుంటలో మహిళలతో బతుకమ్మ ఆడిస్తున్న మాజీ ఎంపీ వి.హనుమంతరావు, డాక్టర్ సి.రోహిణ్‌రెడ్డి తదితరులు

పంచాయతీరాజ్ కార్యదర్శుల సమస్యలను పరిష్కరించాలి

రాంనగర్, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి): పంచాయతీరాజ్ శాఖలో పనిచేస్తున్న కార్యదర్శుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ పంచాయతీరాజ్ ముఖ్యకార్యదర్శి లోకేష్‌కుమార్‌కు, ఐఏఎస్ అధికారి సృజనకు టీఎన్జీవోస్ పంచాయతీ కార్యదర్శుల సెంట్రల్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు సందిల బలరాం ఆధ్వర్యంలో ఫోరం నేతలు బుధవారం వినతిపత్రం సమర్పించారు. అనంతరం వారు బాగ్‌లింగంపల్లిలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శులు ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యలను పరిష్కరించాలని కోరారు. తమ డిమాండ్ల పరిష్కారానికి కృషి చేయాలని అధికారులను కోరామన్నారు. పంచాయతీ రాజ్ డిప్యూటీ కమిషనర్ సుధాకర్, రామారావు, జాయింట్ కమిషనర్ శ్రీనివాస్‌రావును కలిసి తమ డిమాండ్లను విన్నవించామన్నారు. ఈ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన డైరీని తెలంగాణ పంచాయతీరాజ్ కార్యదర్శి లోకేష్‌కుమార్ ఆవిష్కరించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫోరం కార్యదర్శి వెంకటరమణయ్య, ఉపాధ్యక్షులు టి.మల్లేష్‌గౌడ్, జి.మల్లేశంగౌడ్, కార్యనిర్వాహక కార్యదర్శి బాల్‌రాజ్, నాయకులు మధుకర్‌రెడ్డి, రాంవిహార్, జ్ఞానేశ్వర్, కిషోర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.


పంచాయతీరాజ్ ముఖ్యకార్యదర్శి లోకేష్‌కుమార్‌కు వినతి పత్రం ఇస్తున్న టీఎన్‌జీవో కార్యదర్శుల సెంట్రల్ ఫోరం నాయకులు

ఏపీ గ్రూప్ 2 పరీక్షలలో రోస్టర్ విధానంలోని లోపాలను సవరించాలి

కవాడిగూడ/చిక్కడపల్లి, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహిస్తున్న గ్రూప్ 2 పరీక్షలలో రోస్టర్ విధానంలో ఉన్న లోపాలను సరిచేయాలని బుధవారం ఇందిరాపార్కు ఎన్‌టీఆర్ స్టేడియంలో ఏపీకి చెందిన గ్రూప్ 2 అభ్యర్థులు మెరుపుధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో దాదాపు వందమందికిపైగా అభ్యర్థులు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు అభ్యర్థులు మాట్లాడుతూ, గ్రూప్ 2 మెయిన్స్‌లోని రోస్టర్ విధానంలోని లోపాలను సరిచేసిన తరువాతనే పరీక్షలు నిర్వహించాలని కోరారు. వెంటనే సంఘటనా స్థలానికి దోమలగూడ పోలీసులు చేరుకొని అనుమతి లేకుండా ధర్నా ఎలాచేస్తారని ప్రశ్నించారు. దీంతో నిరసన చేస్తున్న అభ్యర్థులు ఎన్‌టీఆర్ స్టేడియం నుంచి వెళ్లిపోయారు. అలాగే హైదరాబాద్ నగర కేంద్ర గ్రంథాలయం ఆవరణలో కూడా ఏపీ గ్రూప్2 అభ్యర్థులు తమ ఆవేదన వ్యక్తం చేశారు

తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి : జేఏసీ


అభివాదం చేస్తున్న జేఏసీ నేతలు సుల్తాన్ యాదగిరి, ప్రఫుల్ రాంరెడ్డి తదితరులు

రాంనగర్, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల స్థలం ఇవ్వాలని, ఉద్యమకారులకు నెలకు రూ.30 వేల గౌరవ వేతనాన్ని ఇవ్వాలని తెలంగాణ ఉద్యమకారు జేఏసీ నేతలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఉద్యమకారుల రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఉద్యమకారుల జేఏసీ సెక్రటరీ జనరల్ ప్రఫుల్ రాంరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జేఏసీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి, గౌరవ అధ్యక్షుడు రంగారెడ్డిలు మాట్లాడారు. తెలంగాణ ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు.

ట్రాన్స్‌జెండర్స్ వెల్ఫేర్ అకాడమీ ఏర్పాటు చేయాలి

రాంనగర్, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ట్రాన్స్‌జెండర్స్ అండ్ హిజ్రా వెల్ఫేర్ అకాడమీ ఏర్పాటు చేయాలని పలువురు వక్తలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ ప్రజాసాంస్కృతిక కేంద్రం ఆధ్వర్యంలో నాయకుడు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ ప్రజాసాంస్కృతిక కేంద్రం రాష్ట్ర అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రపంచంలో అత్యంత వివక్షకు గురైన వర్గం ట్రాన్స్‌జెండర్స్‌కు బడ్జెట్‌లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒక్క పైసా కేటాయించకపోవడం శోచనీయమన్నారు.

తెలంగాణలో మహిళా శిశు సంక్షేమ శాఖ నుంచి విడదీసి ప్రత్యేకంగా ట్రాన్స్‌జెండర్ హిజ్రా వెల్ఫేర్ అకాడమీ ఏర్పాటు చేసి వెయ్యి కోట్ల నిధులను కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు.

జీఏసీ ట్రాన్స్‌జెండర్స్ ఆరోగ్య సమస్యలు ప్రభుత్వాలే పట్టించుకోవాలన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి 32 మందికి మాత్రమే ట్రాఫిక్ కానిస్టేబుల్ పోస్టులు భర్తీ చేశారని, అర్హత కలిగిన వారందరికీ అవకాశాలు కల్పించాలన్నారు. ఈ సందర్భంగా ట్రాన్స్‌జెండర్స్‌కు ఇందరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని, ట్రాన్స్‌జెండర్ ఉత్సవాలు నిర్వహించాలని తీర్మానం చేసి మంత్రి సీతక్కకు అందజేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌జెండర్స్ ప్రియా, నగ్మా, హారతి, పప్పి, సురేఖ తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న భూపతి వెంకటేశ్వర్లు

'కల్యాణలక్ష్మి, షాదీముబారక్' ఘనత కేసీఆర్‌దే

బర్కత్‌పుర, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి): కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాలను తీసుకువచ్చిన ఘనత మాజీ సీఎం కేసీఆర్‌కే దక్కిందని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. పేద ప్రజలు ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. బుధవారం హిమాయత్‌నగర్ తహసీల్దార్ కార్యాలయం వద్ద కాచిగూడ డివిజన్‌కు చెందిన 28 మందికి కల్యాణలక్ష్మి, 19 మందికి షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హిమాయత్‌నగర్ తహసీల్దార్ సంధ్యారాణి, కాచిగూడ కార్పొరేటర్ కన్నె ఉమాదేవి, బీజేపీ సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షుడు రమేష్‌యాదవ్, బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు భీష్మాదేవ్, బీజేపీ నేతలు బల్వీర్, క్షీరసాగర్, భీమ్‌రాజ్ పాల్గొన్నారు.

ఫ్లైఓవర్ జాప్యానికి రాష్ట్ర ప్రభుత్వాలే కారణం: బీజేపీ

బర్కత్‌పుర, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి): అంబర్‌పేట ఫ్లైఓవర్ జాప్యానికి బీఆర్‌ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలే కారణం అని బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా మాజీ అధ్యక్షుడు డాక్టర్ ఎన్.గౌతమ్‌రావు ఆరోపించారు. ఫ్లైఓవర్ పనులు పూర్తయినప్పటికీ రహదారి సమస్యలు, సర్వీస్ రోడ్ల భూసేకరణలో తీవ్ర జాప్యం జరుగుతోందని ఆరోపించారు. బుధవారం బర్కత్‌పురలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచకుండా ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని, ఇది సరైంది కాదని అన్నారు. భూ సమస్య పరిష్కారం కాకుండా ఫ్లైఓవర్ ప్రారంభించినా ప్రజలకు పూర్తి ప్రయోజనం ఉండదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే భూసేకరణ ప్రక్రియను పూర్తిచేసి సర్వీస్‌రోడ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గతంలో బీఆర్‌ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు భూసేకరణను పట్టించుకోకుండా ఫ్లైఓవర్ పనులను ఆలస్యం చేయడం వల్లనే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన డిమాండ్ చేశారు.

నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించాలి : టీడీపీ

చిక్కడపల్లి, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగాలు లేక నిరుద్యోగులుగా ఉన్న లక్షలాది మందికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగావకాశాలు కల్పించాలని టీడీపీ జాతీయ ప్రచార కార్యదర్శి జంగం దశరథ్ డిమాండ్ చేశారు. బుధవారం చిక్కడపల్లిలో ఆయన విలేకరులతో మాట్లాడారు. దేశంలో అనేక కంపెనీలు మూతపడుతున్నా కూడా పాలకులకు కనిపించకపోవడం దురదృష్టకరమన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం వచ్చిన తర్వాత కూడా నిరుద్యోగులు నిరుద్యోగులుగానే మిగిలిపోవడం దారుణమన్నారు.

'వేసవిలో ట్రాన్స్‌ఫార్మర్లు పేలకుండా చర్యలు తీసుకోవాలి'

రాంనగర్, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి) : వేసవిలో ట్రాన్స్‌ఫార్మర్లు పేలకుండా ట్రాన్స్‌కో అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని బాగ్‌అంబర్‌పేట కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డి సూచించారు. బుధవారం డివిజన్‌లోని భరత్‌నగర్‌లో ట్రాన్స్‌ఫార్మర్ నుంచి పెద్దఎత్తున మంటలు వచ్చి వైర్లు కాలిపోయాయి. స్తంభాలు వంగిపోయాయి. దీంతో స్థానిక ప్రజలు భయాందోళనకు గురై ఈ విషయాన్ని కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డికి సమాచారం అందించారు. వెంటనే ఆమె ఈ ప్రాంతానికి వచ్చి అగ్నిమాపక సిబ్బందిని రప్పించి మంటలను ఆర్పివేయించారు. వేసవిలో ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద కేబుల్ వైర్లతో ప్రమాదాలు జరుగుతున్నాయని ఈ విషయంపై ట్రాన్స్‌కో అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌కో అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.